# TELUGU, Paper - I

*(First Language)*

**Parts A and B**

*Time : 2 Hours 45 min.]* *[Maximum Marks : 40*

## Part-A

*Time : 2.15 Hours* *Marks : 30*

**సూచన :** మొదటి 15 ని॥లు ప్రశ్నపత్రం చదవండి. మిగతా 2 గం॥ల సమయంలో జవాబులు రాయండి.

**I. వ్యక్తీకరణ – సృజనాత్మకత (స్వీయరచన)**

**(అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.** **4×3=12**

1. ఆకలిని తట్టుకోలేని వ్యాసునికి పార్వతి చేసిన హితబోధపై మీ అభిప్రాయాన్ని వివరించండి.
2. 'మీర్ తఖీమీర్' కవిత్వంలోకి సాధారణ ప్రజల భాష ఎట్లా వచ్చింది?
3. 'నాడు నేడును తెలంగాణ మోడలేదు శత్రువుల దొంగదాడికి' అని కవి దాశరథి అనడంలోని ఉద్దేశమేమై యుండవచ్చు?
4. ఆదిరాజు వీరభద్రరావు రచనలను పేర్కొనండి.

**(ఆ) కింది వాటిలో ప్రతి భాగం నుండి తప్పనిసరిగా ఒక ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.** **3×6=18**

5. మనిషి గొప్పస్థానానికి చేరుకోవడానికి 'జీవనభాష్యం' పాఠం ద్వారా కవి సి.నా.రె. సూచించిన అంశాలేవి?

**లేదా**

'దానగుణం గల వ్యక్తుల వల్ల ఈ సమాజం మెరుగైన స్థితికి చేరుకుంటుంది.' – సమర్థించండి.



P.T.O.

6. ''మూడు తరాల అణచివేతలో మగ్గిన సమాజాన్ని మళ్ళీ సంక్షేమ పథకాల రూపంలో ఆదుకోవడం తప్పనిసరి.'' - సమర్థించండి.

**లేదా**

ఇది విన్నప్పుడల్లా నేను రెండు ప్రశ్నలు వేసుకుంటాను. ''ఏ తెలుగు, ఎక్కడి తెలుగు'' అని. ఈ మాటలను సామల సదాశివగారు అనడం వెనుక కారణాలు ఏమై ఉంటాయో విశ్లేషించండి.

7. వాలి-శ్రీరాముని మధ్య జరిగిన సంవాదం సారాంశం రాయండి.

**లేదా**

అన్న పట్ల భరతునికి గల భక్తి భావాన్ని గురించి వివరించండి.

---